క్లుప్తంగా

కొనసాగుతున్న వీవోఏల సమ్మె



ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలోని అంబేడ్కర్‌చౌరస్తా వద్ద చేపట్టిన వీవోఏల సమ్మె బుధవారం 24వ రోజు కొనసాగుతోంది. వీరికి టీటీడీపీ నాయకులు దేగాం యాదగౌడ్‌, రాజేశ్వర్‌లు మద్దతు తెలిపారు. సీఎం కేసీఆర్‌ వీవోల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌ చేశారు. మండలంలోని వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి



బాల్కొండ: రానున్న వర్షకాలంలో సీజనల్‌ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉండటంతో పరిసరాలను శుభ్రంగా ఉంచాలని మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో చేపట్టిన పారిశుధ్య పనులను బుధవారం ఆయన పరిశీలించారు. మురికి కాలువల్లో చెత్తను వేయవద్దన్నారు. తడి చెత్త, పొడి చెత్తలను వేరువేరుగా గ్రామ పంచాయతీ బండిలో వేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్‌రెడ్డి , సిబ్బంది తదితరులు ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



బాల్కొండ: మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మీ చెక్కులను బుధవారం ఎంపీపీ లావణ్య బాల్కొండలో పంపిణీ చేశారు. వైస్‌ ఎంపీపీ శ్రీకాంత్‌, సర్పంచ్‌ సునీత, బీఆర్‌ఎస్‌ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి, నాయకులు దాసరి వెంకటేశ్‌, లింగాగౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులు..



వేల్పూర్‌: మండల కేంద్రంలో బుధవారం పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులను బీఆర్‌ఎస్‌ నాయకులు పంపిణీ చేశారు. నాయకులు రేగుల రాములు, భీమ రాజేందర్‌, బబ్బూరి ప్రతాప్‌రెడ్డి, నోముల రవీందర్‌, పిట్ల సత్యం, బద్దం హరికిషన్‌ పాల్గొన్నారు

కంటి వెలుగు ప్రారంభం



బాల్కొండ: ముప్కాల్‌ మండలం రెంజర్ల గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం స్థానిక ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని వైద్యాధికారులు ప్రజలకు సూచించారు. సర్పంచ్‌ ఆకుల రాజేశ్వర్‌, వైద్యాధికారి ప్రణవ, ఆశావర్కర్లు, అంగన్‌ వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నియామకం..



ఆర్మూర్‌టౌన్‌: తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా చెన్న రవికుమార్‌ నియమితులయ్యారు. ఈసందర్భంగా హైదరాబాద్‌లోని పద్మశాలి సంఘ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్‌రావు, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి బుధవారం రవికుమార్‌కు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

19న మైనార్టీ కార్పొరేషన్‌ రుణాలకు ఇంటర్వ్యూలు

ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలోని మున్సిపల్‌ కార్యాలయంలో ఈనెల 19న మైనార్టీ కార్పొరేషన్‌ రుణాలు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మున్సిపల్‌ కమిషనర్‌ ప్రసాద్‌చౌహాన్‌ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని సైదాబాద్‌ కాలనీలో గల షాదీఖానలో ఉదయం 11గంటలకు రుణాల కోరకు దరఖాస్తు చేసుకున్నవారు పాల్గొన్నాలన్నారు. వచ్చేటప్పుడు పూర్తి ధృవీకరణ పత్రాలతో హాజరు కావాలని సూచించారు.

ఆర్మూర్‌లో ట్రాఫిక్‌ అస్తవ్యస్తం

- పనిచేయని ట్రాఫిక్‌ సిగ్నల్స్‌
- పట్టించుకోని పోలీసు అధికారులు
- ఇబ్బందుల్లో వాహనదారులు



మామిడిపల్లి చౌరస్తా వద్ద పనిచేయని ట్రాఫిక్‌ సిగ్నల్స్‌



అంబేడ్కర్‌ చౌరస్తా వద్ద ట్రాఫిక్‌ సిగ్నల్‌ పనిచేయకపోవడంతో ఇష్టారీతిన వెళ్తున్న వాహనలు

ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలో వాహన రాకపోకల తీరు అస్తవ్యస్తంగా మారింది. గత కొన్ని నెలల నుంచి ట్రాఫిక్‌ సిగ్నల్స్‌ పనిచేయడం లేదు. దీంతో ట్రాఫిక్‌ నిబంధనలు పాటించకపోవడంతో కష్టాలు నిత్యకృత్యంగా మారాయి. ఎటు నుంచి వాహనాలు వస్తున్నాయో తెలియక అన్ని వాహనలు ఒకే చోట చేరి, ఎటూ కదలని పరిస్థితి ఏర్పటుతుంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు వేల వాహనాలు అంబేడ్కర్‌ చౌరస్తా మీదుగా రాకపోకలు కొనసాగిస్తుంటాయి. కానీ మున్సిపల్‌ శాఖ ఆధ్వర్యంలో జాతీయ చౌరస్తాల వద్ద రూ. 13లక్షల నిధులతో ఏర్పాటుచేసిన ట్రాఫిక్‌ సిగ్నల్‌ ముణ్నాళ్ల ముచ్చటగా మారింది. గతంలో ఒకసారి మరమ్మతులు చేసినప్పటికి మళ్లీ అదే పరిస్థితి నెలకొంది. దీంతో రోజురోజు ట్రాఫిక్‌ సమస్య జఠిలమవుతుంది. అంబేడ్కర్‌చౌరస్తా, మెడిసిటి చౌరస్తా, మామిడిపల్లి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సిగ్నల్‌ పనిచేయకపోవడంతో ప్రతిరోజు ట్రాఫిక్‌ సమస్యలు ఏర్పడుతున్నాయి.

రోడ్లపైనే వాహనాల పార్కింగ్‌..

ఆర్మూర్‌ చుట్టు పక్కల గ్రామాల నుంచి నిత్యం వేల మంది తమ పనుల కోసం ఆర్మూర్‌ వస్తుంటారు. కాగ ట్రాఫిక్‌ సిగ్నల్‌ సరిగా లేకపోవడంతో ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోతున్నాయి. దీనికితోడు వివిధ గ్రామాల నుంచి పనుల నిమిత్తం వస్తున్న ప్రజలు తమ వాహనాలను రోడ్లపైనే పార్కింగ్‌ చేసి తమ పనులు చేసుకోవడం వల్ల కూడ ట్రాఫిక్‌ సమస్య ఏర్పడుతోంది. పాతబస్టాండ్‌ వద్ద బస్సు లోపలికి ప్రవేసించే సమయంలో ఆటోలు రోడ్డుపై నిలపడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికైన అధికారులు స్పందించి పట్టణంలో ట్రాఫిక్‌ సమస్య లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యను పరిష్కరిస్తాం..

పట్టణంలోని ప్రధాన కూడలీల వద్ద ట్రాఫిక్‌ సమస్య లేకుండా చూస్తాం. అవసరమైన చోట పోలీస్‌ సిబ్బందిని ఏర్పాటు చేస్తాం. ప్రతిఒక్కరూ ట్రాఫిక్‌ నింబంధనలు తప్పక పాటించాలి.

– సురేష్‌బాబు, ఎస్‌హెచ్‌వో, ఆర్మూర్‌

టీడీపీకి పూర్వ వైభవం తీసుకురావాలి



సభలో అభివాదం చేస్తున్న టీడీపీ నాయకులు

పెర్కిట్‌(ఆర్మూర్‌): తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకు రావడానికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలీం మస్కాతి అన్నారు. ఆర్మూర్‌ మున్సిపల్‌ పరిధిలోని పెర్కిట్‌లో బుధవారం మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆనాడు పేద ప్రజల కోసమే నందమూరి తారక రామరావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రజల మదిలో ఇప్పటికీ పదిలంగా ఉందన్నారు. కర్నాటకలో జాడలేని కాంగ్రెస్‌ ఎలాగైతే అధికారంలోకి వచ్చిందో అదే తరహాలో తెలంగాణలో టీడీపీ అధికారంలోకి వస్తుందన్నారు. అనంతరం ఎన్టీఆర్‌కు భారత రత్న అవార్డు ఇవ్వాలని, ఆర్మూర్‌ ప్రాంతంలో పసుపు బోర్డు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర ఇవ్వాలని, జక్రాన్‌పల్లిలో ఏయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని, నిజామాబాద్‌ ప్రాంతంలో ఉన్న షుగర్‌ ఫ్యాక్టరీలను తెరిపించాలని, ఇటీవల అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తదితర అంశాలపై మహానాడులో తీర్మానం చేశారు. టీడీపీ నిజామాబాద్‌ పార్లమెంట్‌ నియోజకవర్గ అధ్యక్షుడు దేగాం యాదాగౌడ్‌, నాయకులు వినోద్‌ కుమార్‌, ప్రవీణ్‌, రాజన్న, ఆనంద్‌, శేఖర్‌, రాజేశ్వర్‌, శ్రీనివాస్‌, సచిన్‌ పటేల్‌, రాజన్న, నారాయణ, ఫిరోజ్‌, జావీద్‌ తదితరులు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి విరాళం



ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని సన్మానిస్తున్న రామాలయ కమిటీ సభ్యులు

నందిపేట్‌(ఆర్మూర్‌): మండల కేంద్రంలోని రామనగర్‌ కాలనీలో నిర్మిస్తున్న రామాలయ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి రూ. 8లక్షలు మంజూరు చేశారు. బుధవారం రామాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. రామాలయ కమిటీ సభ్యులు రమణరెడ్డి, హన్మండ్లు, రాములు సార్‌, మచ్చర్ల సాగర్‌, ప్రవీన్‌గౌడ్‌లు ఉన్నారు.

దళితరత్న అవార్డు గ్రహీతలకు సన్మానం



బోధన్‌లో అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ డివిజన్‌ కమిటీ ప్రతినిధులు

బోధన్‌: పట్టణంలోని తాలూకా రైస్‌మిల్లర్స్‌ అసోసియేషన్‌ భవన్‌లో బుధవారం డివిజన్‌కు చెందిన దళితరత్న అవార్డు గ్రహీతలకు ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ డివిజన్‌ కమిటీ అధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సన్మానం పొందిన వారి లో నీరడి రవికుమార్‌, దేవేందర్‌, స్వామి, పల్నాటీ యాదగిరి, గంగాధర్‌ ఉన్నారు. నాయకులు పరిమి కోటేశ్వర్‌రావు, ఈశ్వర్‌, వెంకటి పాల్గొన్నారు.

ముగిసిన మండలస్థాయి సీఎం కప్‌ పోటీలు



నందిపేటలో కబడ్డీ విజేత జట్టుతో అధికారులు



మాక్లూర్‌ మండల కేంద్రంలో..



ఆర్మూర్‌ పట్టణంలో..



రుద్రూర్‌లో..

నందిపేట్‌/మాక్లూర్‌/ఎడపల్లి/ఆర్మూర్‌టౌన్‌/రుద్రూర్‌/వర్ని/నవీపేట/కమ్మర్‌పల్లి: ఆర్మూర్‌, బాల్కొండ, బోధన్‌ నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో సాగుతున్న మండలస్థాయి సీఎం కప్‌ క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని, మాట్లాడారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. ఓటమి రేపటి గెలుపునకు నాంది అని పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులు జిల్లా, రాష్ట్రస్థాయిలలో రాణించాలని పేర్కొన్నారు. అనంతరం ఆయా క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. నందిపేటలో కబడ్డీ పోటిలో అయిలాపూర్‌ జట్టు ప్రథమ స్థానంలో, నందిపేట జట్టు ద్వీతీయ స్థానంలో నిలిచాయి. అలాగే వాలీబాల్‌ పోటిలో అయిలాపూర్‌ (విన్నర్‌) లక్కంపల్లి (రన్నర్‌)గా ఖోఖో పోటిలో బాద్గుణ (విన్నర్‌) నందిపేట (రన్నర్‌) జట్లు విజేతగా నిలిచారు. రుద్రూర్‌ మండలంలో ఖోఖో, కబడ్డి, వాలీబాల్‌ పోటీల్లో రుద్రూర్‌ జట్లు విన్నర్‌గా నిలిచాయని వ్యాయామ ఉపాధ్యాయురాలు కల్పన ప్రకటించారు. కమ్మర్‌పల్లి మండలంలో కబడ్డీలో ఉప్లూర్‌, వాలీబాల్‌లో అమీర్‌నగర్‌, ఖోఖోలో చౌట్‌పల్లి విజేతగా నిలిచింది. అదేవిధంగా అథ్లెటిక్స్‌లో విజేతలుగా నిలిచిన వారికి ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.



మోస్రా మండల కేంద్రంలో..



ఎడపల్లి మండల కేంద్రంలో..



బషీరాబాద్‌లో..

ప్రశాంతంగా పాలిసెట్‌ పరీక్ష



నిజామాబాద్‌లోని ఓ పరీక్ష కేంద్రం వద్ద బారులు తీరిన విద్యార్థులు

నిజామాబాద్‌అర్బన్‌: జిల్లా కేంద్రంలో బుధ వారం పాలిసెట్‌–2023 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్షకు 5856 మంది దరఖాస్తు చేసుకోగా 5510 మంది పరీక్షకు హాజరయ్యారు. ఉదయం 11.గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష జరిగింది. జిల్లా కేంద్రంలో 16 పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.





పరీక్ష కేంద్రానికి వెలుతున్న విద్యార్థినులు.. హాల్‌టికెట్‌ నంబర్లను చూసుకుంటున్న అభ్యర్థులు

ఎర్రటెండలోనూ పంటపొలాలు కళకళ



డొంకేశ్వర్‌ మండలం అన్నారం గోదావరి శివారులో సాగవుతున్న పచ్చని పొలాలు

జిల్లా వ్యాప్తంగా వరికోతలు ఎప్పుడో పూర్తయ్యాయి. చేతికొచ్చిన పంటను అమ్ముకుని రైతులంతా ఖరీఫ్‌ సాగుకు సన్నద్ధమవుతున్నారు. కానీ డొంకేశ్వర్‌ మండలంలో గోదావరి శివారు ప్రాంతాల్లో కోతకు రాని పొలాలు ఇంకా ఉన్నాయి. ఇక్కడి రైతులు ఆలస్యంగా పంటను సాగు చేయడంతో ప్రస్తుతం మండు వేసవిలో పచ్చదనంతో చూపరులను ఆకట్టుకుంటున్నాయి. కొన్ని పొలాలు కోతదశలో, మరికొన్ని పొట్టదశలో ఉన్నాయి. –డొంకేశ్వర్‌(ఆర్మూర్‌)



బాధిత కుటుంబానికి చేయూత

వర్ని: మండలంలోని పాత వర్ని గ్రామానికి చెందిన లోకుల రమేష్‌ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి బుధవారం మనోయోగ్‌ స్వచ్ఛంద సంస్థ సభ్యులు రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సంస్థ డైరెక్టర్‌ శ్రీశైలం, ఎఫ్‌ఎంసీ అనిల్‌ కుమార్‌ పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్‌



పీవీఆర్‌ మల్టీప్లెక్స్‌

స్క్రీన్‌-1 కస్టడీ–12.10 6.35
గార్డియన్స్‌ ఆఫ్‌ ది (తెలుగు)-3.20
ది కేరళ స్టోరీ(హిందీ)-9.45

స్క్రీన్‌-2 ఫస్ట్‌ ఎక్స్‌(ఇంగ్లీష్‌)3డీ -1.00
7.00

స్క్రీన్‌-3 అన్నీ మంచి శకునములే–11.45
3.00 6.15 9.30

స్క్రీన్‌-4 అన్నీ మంచి శకునములే -1.00
ఉగ్రం -4.15
విరూపాక్ష -7.25
పీఎస్‌-2(తెలుగు)-10.30

ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే ఆందోళన



జెడ్పీటీసీతో మాట్లాడుతున్న లబ్ధిదారులు

రుద్రూర్‌: చందూర్‌లో ఇళ్ల పట్టాలు ఇచ్చి స్థలాన్ని చూపడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని, స్థలాలు చూపకుంటే ఆందోళనలు చేపడతామని నిరుపేద లబ్ధిదారులు పేర్కొన్నారు. 15ఏళ్ల క్రితం మండల కేంద్రంలోని మర్రిబౌడ, గొల్లపేట ప్రాంతాల్లో సుమారు వంద మందికి ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. వారం రోజుల క్రితం తహసీల్దార్‌ సర్వే చేసి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయమై బుధవారం లబ్ధిదారులు జెడ్పీటీసీ అంబర్‌సింగ్‌, వైస్‌ ఎంపీపీ దశాగౌడ్‌తో చర్చించారు. ఇళ్ల స్థలాల సాధనకు చేపట్టాల్సిన కార్యచరణలో భాగంగా గురువారం సర్వే చేపట్టని ఎడల తహసీల్‌ కార్యాలయం వద్ద వంట వార్పు కార్యక్రమం చేయాలని నిర్ణయించుకున్నారు.

ఆధ్యాత్మికం..

- ఘనంగా శివపార్వతుల మాస కల్యాణం



శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

బోధన్‌టౌన్‌(బోధన్‌): పట్టణంలోని ఏకచక్రేశ్వర ఆలయంలో బుధవారం మాస శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మెన్‌ బీర్కూర్‌ శంకర్‌ దంపతులు, ఆలయ ఈవో రవిందర్‌ గుప్తా, జూనియర్‌ అసిస్టెంట్‌ రాములు, పాలక మండల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

బోధన్‌: బోధన్‌ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ప్రకటించాలని పట్టణంలో న్యాయవాదులు కొనసాగిస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం 150వ రోజుకు చేరాయి. దీక్షలో న్యాయవాదులు శంకర్‌, అర్జున్‌ రాండర్‌లు కూర్చున్నారు. బార్‌ అసోసియేషన్‌ మాజీ అధ్యక్షుడు ఎం, గంగారెడ్డి, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి సుబ్బారావులు దీక్షలు ప్రారంభించారు.



రిలే దీక్షలో కూర్చున్న న్యాయవాదులు

బ్యాంక్‌ మేనేజర్‌కు సన్మానం

రుద్రూర్‌: మోస్రాలోని కెనరా బ్యాంక్‌ మేనేజర్‌గా విధులు నిర్వర్తించిన నేనావత్‌ రమేష్‌, నవీపేట మండలం జన్నెపల్లి బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా బుధవారం మేనేజర్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు సన్మానించారు.

పెండింగ్‌ బిల్లులను విడుదల చేయాలి

ఖలీల్‌వాడి: మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రూ. 3000 గౌరవ వేతనం పెండింగ్‌ బిల్లులను వెంటనే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్‌ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమ డిమాండ్‌ చేశారు. నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో బుధవారం జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రమ మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నూర్జహాన్‌, ఉపాధ్యక్షులు మల్యాల గోవర్ధన్‌, యూనియన్‌ నాయకులు కొండ గంగాధర్‌, సుజాత, నిరంజన, బాలరాజు, శిరీష, సురేందర్‌ రెడ్డి, పర్వవ్వ, మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.